## రెచ్చగొట్టే పోస్టులు పెడితే కటకటాల్లోకి..

రేగోడ్, నవంబర్ 19 : సోషల్ మీడియా వేదికగా రెచ్చగొట్టే పోస్టులు పెడితే కటకటాల్లోకి వెళ్లాల్సి వస్తుందని ఎస్సై రాజయ్య సూచించారు. వాట్సాప్/టెలిగ్రామ్/ఫేస్‌బుక్ సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా పోస్టులు పెడితే ఎంతటి వారైనా చర్యలు తప్పవన్నారు. కొన్ని రోజుల ఎలక్షన్ గురించి పార్టీకి సంబంధించిన వారని కించపరిచే విధంగా పోస్టులు పెడితే వాట్సాప్ గ్రూపుల్లో ఆకర్షించే అబద్దాలతో ఒక పార్టీకి సంబంధించిన పోస్టులు, వ్యక్తి గత దూషణకు దిగిన ఆ గ్రూప్ అడ్మిన్‌తో సహా వారిపై కేసులు పెడుతామన్నారు. మండలంలోని గ్రామాల్లో అక్రమంగా మద్యం అమ్మినవారి వివరాలు అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. దుకాణాదారులు మద్యం అమ్మినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అభివృద్ధిని చూసి ఓటేయండి

- 'ఖేడ్' ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి
- బీఆర్ఎస్ పార్టీని మూడోసారి ఆదరించాలి



పెద్దశంకరంపేటలో మాట్లాడుతున్న ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట, నవంబర్ 19 :నారాయణఖేడ్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి మరోసారి ఆశీర్వదించాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం పెద్దశంకరంపేటలో కేంద్రపుడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ విగ్రాం శ్రీనివాస్‌గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ పని తీరును చూసి మూడోసారి ప్రజలు బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతోగెలిపించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గడపగడపకూ చేరాయన్నారు. ప్రస్తుతం ఎన్నికలు రావడంతో కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ప్రజలు కనిపిస్తున్నారని అన్నారు. కరోనా కష్ట కాలంలో కూడా సం క్షేమ పథకాలు ఆగలేవన్నారు.

**హ్యాట్రిక్ దిశగాగెలిపించాలి**

శాసన సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలందరూ ఓటు వేసి మూడోసారి హ్యాట్రిక్ దిశగా భారీ మెజార్టీతో గెలిపించాలని కేంద్రపుడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ విగ్రాం శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం పెద్దశంకరంపేటలో ఆయన నివాసంలో మాట్లాడుతూ నారాయణఖేడ్ ఎమ్మెల్యేగా భూపాల్‌రెడ్డిని కారుగుర్తుకు ఓటు వేసిగెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మురళీపంతులు, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేశ్, నాయకులు వేణుగోపాల్‌గౌడ్, సుభాశ్‌గౌడ్, సురేశ్‌గౌడ్, మహంకాళి కృష్ణమూర్తి, తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

### అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్



వట్‌పల్లిలో గులాబీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతి కిరణ్

వట్‌పల్లి, నవంబర్ 19 : బీఆర్ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమతుందని అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ అన్నారు. మండల పరిధిలోని పోతులబోగుడలో అదివారం టేక్మాల్ మండలంలోని వెల్పుగోండలోని కాంగ్రెస్ యువనాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు హెచ్చరించారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

KIDNEY STONES

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

### నేడు అందోల్‌లో చంటి క్రాంతికిరణ్ పర్యటన

రేగోడ్,నవంబర్ 19 : నేడు అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతికిరణ్ ప్రచారంలో భాగంగా సోమవారం మర్పల్లి, రేగోడ్, జగిర్యాల గ్రామాల్లో పర్యటించనున్నట్లు మండలాధ్యక్షుడు బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి రమేశ్ తెలిపారు. అన్ని గ్రామాల అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొనాలని సూచించారు.

# అందోల్ -జోగిపేటలో ప్రచారం



అందోల్ : జోగిపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ నాయకులు

అందోల్, నవంబర్ 19 : కారుగుర్తుకు ఓటేసి.. బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరణ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలంటూ బీఆర్ఎస్ నాయకులు అందోల్–జోగిపేటలో ఆదివారం జోరుగా ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పలు వార్డుల్లో తిరుగుతూ ఎన్నికల్లో స్థానిక అభ్యర్థి చంటి క్రాంతికిరణ్ గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అందోల్ గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగురాలని అందుకు ప్రజలందరూ కారుగుర్తుకు ఓటేయాలన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దని కండ్ల ముందు కనబడుతున్న అభివృద్ధిని చూసి ఓటేయాన్నారు.



అందోల్ : నేరడిగుంటలో ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు

# బీఆర్ఎస్‌లో కాంగ్రెస్ నేతల చేరిక



చేవెళ్ల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడికి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి హరీశ్‌రావు

అల్లాదుర్గం, నవంబర్ 19 : బీఆర్ఎస్ అభివృద్ధిని చూసి మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. ఆదివారం సిద్దిపేటలోని హరీశ్‌రావు నివాసంలో మండలంలోని చేవెళ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ అధ్యక్షుడు పి.బస్వరాజ్ అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో మంత్రి హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయన వెంట రైల్వే బోర్డు మెంబర్ కాశీనాథ్, మార్క్ఫెడ్ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు జైపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ గెలుపు ఖాయం



కాదులూర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

టేక్మాల్, నవంబర్19 : బీఆర్ఎస్ నాయకులు మండలంలోని కాదులూర్‌లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామంలోని గడప గడపకూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని ప్రజలను కోరారు. 24 గంటల కరెంట్ వస్తున్నదని కాంగ్రెస్‌ను గెలిపిస్తే చీకటి రోజులు తిరిగి పునరావృతమవుతాయని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ భక్తు వీరప్ప, ప్రధాన కార్యదర్శి అవినాష్, గ్రామ సర్పంచ్ రాజేందర్, జిల్లా బీఆర్ఎస్ యువత కార్యదర్శి భాస్కర్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రాజాగౌడ్, నాయకులు సిద్ధయ్య, నాయకులు రవి, సర్దార్, రమేశ్ నాయక్, గోవింద్ చారి, రాజేందర్, నరేశ్ చారి తదితరులు పాల్గొన్నారు.

# నేడు గౌడ కులస్తుల సమ్మేళనం



అందోల్ : మాట్లాడుతున్న గౌడ సంఘం నాయకులు

అందోల్, నవంబర్ 19 : నేడు తాలెల్మలో నిర్వహించనున్న గౌడ్ ఆత్మీయ సమ్మేళనానికి గౌడ సోదరులు పెద్ద ఎత్తున తరలిరావాలని గౌడ సంఘం నాయకులు లింగాగౌడ్, అశోక్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నారాయణమూర్తిగౌడ్, లక్ష్మణ్‌గౌడ్, వినోద్ గౌడ్, రాజుగౌడ్, ప్రతాప్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657